## క్లుప్తంగా

### నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మిర్యాలగూడ అర్బన్ : మండల పరిధిలోని నందిపాడులోని హనుమాన్ టెంపుల్, ఎస్సీ కాలనీలోని ట్రాన్స్‌ఫార్మర్ల లింకు లేన్ల మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 9గంటల నుంచి 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు రూరల్ ట్రాన్స్‌కో అధికారులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గృహ వినియోగదారులు విద్యుత్ అధికారులకు సహకరించాలని కోరారు.

### ఘనంగా లింగమంతుల జాతర



జాతరలో పూజలు చేస్తున్న తిప్పన విజయసింహారెడ్డి

మిర్యాలగూడ : మిర్యాలగూడ మండలం ఆలగడప గ్రామంలో లింగమంతుల జాతరను సోమవారం భక్తులు ఘనంగా నిర్వహించుకున్నారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి అనేక మంది భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. జాతరలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మట్టపల్లి సైదులుయాదవ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చామర్తి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్‌లు జయమ్మకోటిరెడ్డి, ముత్తమ్మ పాల్గొన్నారు.

### నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి



మొక్కలు నాటుతున్న ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు

దేవరకొండ : విద్యార్థులు చదువుతో పాటు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని దేవరకొండ ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు మకట్‌లాల్, ఆరీఫా అన్నారు. కళాశాలకు చెందిన ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు దేవరకొండ మండల పరిధిలోని వెంకటతండా, చందంపేట మండలం పోలేపల్లి గ్రామాల్లో చేపట్టిన ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిబిరం సోమవారం ఆరో రోజుకు చేరింది. ఈ సందర్భంగా గ్రామంలో మొక్కలు నాటి విద్యార్థులు హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు, గ్రామస్తులున్నారు.

### మాస్టర్స్ ఇన్ ఆప్టోమెట్రిక్ టాపర్‌గా దీపిక




దీపికకు బంగారు పతకం అందజేస్తున్న మహారాష్ట్ర గవర్నర్

దేవరకొండ: పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది పొట్ట చెన్నయ్య కోడలు దీపిక మహారాష్ట్రలోని పూణెలో గల భారతీ విద్యాపీఠ్ యూనివర్సిటీలో మాస్టర్స్ ఇన్ ఆప్టోమెట్రిక్ (పోస్ట్ గ్రాడ్యుయేషన్)లో టాపర్‌గా నిలిచి గోల్డ్ మెడల్ సాధించింది. ఆమె ఇటీవల ఏర్పాటు చేసిన స్నాతకోత్సవంలో మహారాష్ట్ర గవర్నర్ రమేష్ బైస్ చేతుల మీదుగా ఆమె బంగారు పతకం, యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ డా. విశ్వజిత్ కదం చేతులమీదుగా మాస్టర్స్ డిగ్రీ పట్టా అందుకుంది. తన విజయానికి వెన్నంటి ప్రోత్సహించిన ఆమె భర్త భువనచంద్రతో పాటు కుటుంబసభ్యులకు ఆమె ధన్యవాదాలు తెలిపారు.

# ఆనందోత్సాహాలతో హోలీ సంబరాలు

మిర్యాలగూడ, దేవరకొండ, నాగార్జునసాగర్ నియోజకవర్గాల్లోని గ్రామాల్లో హోలీ వేడుకలను ప్రజలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. పల్లె, పట్టణం ఏ వీధిలో చూసినా హోలీ వేడుకలు కనువిందు చేశాయి. చిన్నారులు, యువతీయువకులు, పెద్దలు రంగుల్లో మునిగి తేలారు. హోలీ సందర్భంగా పలుచోట్ల కామదహనం నిర్వహించారు. చిన్నాపెద్దా కలిసి ఆడిపాడుతూ.. రంగులు పూసుకుంటూ సందడి చేశారు.

- సాక్షి నెట్‌వర్క్



మిర్యాలగూడ : హోలీ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, యోగా క్లబ్ సభ్యులు



నాగార్జునసాగర్ : హోలీ ఆడుతున్న రఘువీర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు




మిర్యాలగూడ : కృష్ణ కాలనీలో హోలీ సంబురాల్లో చిన్నారులు



మిర్యాలగూడ టౌన్ : హోలీ వేడుకల్లో కార్పెంటర్లు



అడవిదేవులపల్లి : ఉల్సాయిపాలెంలో..



మాడుగులపల్లి : ఆగామోత్కూర్‌లో..



మిర్యాలగూడ అర్బన్ : రవీంద్రనగర్ కాలనీలో..



మిర్యాలగూడ టౌన్ : హనుమాన్‌పేటలో..



పెద్దవూర : హోలీ సంబరాల్లో సెల్ఫీ తీసుకుంటున్న యువకులు



దేవరకొండ : హోలీ వేడుకల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు



హాలియా : హోలీ వేడుకల్లో సీకే యూత్ సభ్యులు



తిరుమలగిరి : హోలీ వేడుకల్లో యువకులు



పెద్దవూర : హోలీ సంబరాల్లో యువకులు



పెద్దఅడిశర్లపల్లి : హోలీ వేడుకలు



త్రిపురారం : హోలీ సంబరాల్లో యువత



డిండి: హోలీ వేడుకల్లో యువత



దేవరకొండ పట్టణంలో హోలీ వేడుకల్లో చిన్నారులు, కాలనీవాసులు



కొండమల్లేపల్లి : హోలీ వేడుకల్లో యువకులు, చిన్నారులు



వేములపల్లి : మొల్కపట్నంలో..



చింతపల్లిలో..



కొండమల్లేపల్లి : రెయిన్‌బో స్కూల్‌లో డ్యాన్స్ చేస్తున్న చిన్నారులు

## వైభవంగా వేంకటేశ్వరస్వామి తిరుకల్యాణం



నిడమనూరు : కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి, నాయకులు



మాడుగులపల్లి : స్వామివారి కల్యాణం తిలకిస్తున్న భక్తులు

నిడమనూరు : మండలంలోని ముప్పారంలోని శ్రీఅలివేలుమంగా సమేత పద్మావతి శ్రీవేంకటేశ్వర స్వామి తిరుకల్యాణోత్సవం సోమవారం మధ్యాహ్నం నిర్వహించారు. ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వారి కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ముందుగా ఎదుర్కోళ్లు, మహిళల కోలాటాలు నడుమ వైభవంగా వేడుకలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్వామివారి కల్యాణోత్సవానికి ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి, జెడ్పీటీసీ నందికొండ రామేశ్వరి, దేవాలయ చైర్మన్ యడవెల్లి విజయ్‌కుమార్ రెడ్డి, వల్లభరెడ్డి, మేరెడ్డి వెంకటరమణ, కోట్ల సైదయ్య, కృష్ణ, వీరేష్, లక్ష్మీనారయణ, మైసయ్య, వివిధ గ్రామాలకు చెందిన మేరెడ్డి వంశీయులు తదితరులు పాల్గొన్నారు.

### వేణుగోపాలస్వామి తిరుకల్యాణం

మాడుగులపల్లి : మండలపరిధిలోని దేవునిగోపాలపురం గ్రామంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో రుక్మిణీ, సత్యభామ సమేత సంతాన వేణుగోపాలస్వామి తిరుకల్యాణం ఆదివారం రాత్రి అంగరంగ వైభవం నిర్వహించారు. కల్యాణాన్ని తిలకించేందుకు గ్రామస్తులు భారీగా హాజరయ్యారు. పాల్గుణ మాస బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా స్వామివారి కల్యాణం నిర్వహించడం ఇక్కడ ఆనవాయితీ. ఏటా దేవాదాయశాఖ ఆధ్వర్యంలో మూడు రోజులు ఆలయంలో బ్రహోత్సవాలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో మంగళంపల్లి దామోదరాచారి, శేషాచారి, నర్సింహాచారి, దేవాదాయ శాఖ అధికారులు, కొలనుపాక వంశీకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### అవగాహన ఉండాలి

నల్లగొండ రూరల్ : ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లకు గ్రామీణ జీవన శైలిపై అవగాహన ఉండాలని ఎన్‌ఎస్‌ఎస్ పీఓ వీరస్వామి అన్నారు. సోమవారం నల్లగొండ మండలంలోని అన్నెపర్తిలో ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు నిర్వహించిన వేసవి కాల శిబిరంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంజీయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రేమ్‌సాగర్, అధ్యాపకులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

### డీఎస్పీతోనే రాజ్యాధికారం

చండూరు : రాష్ట్రంలో బహుజనుల రాజ్యాధికారం ధర్మ సమాజ్ పార్టీతోనే సాధ్యమవుతుందని పార్టీ జిల్లా కన్వీనర్ శ్రీను అన్నారు. సోమవారం చండూరులో ధర్మ సమాజ్ పార్టీ మండల కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీను ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ మండల కో కన్వీనర్ శంకర్ మహారాజ్, శ్రీశైలం మహారాజ్, సుమన్ మహారాజ్, మధు మహారాజ్, పాల్గొన్నారు.

## పొలానికి నిప్పపెట్టిన వ్యక్తిపై ఫిర్యాదు

మిర్యాలగూడ టౌన్: తన వరి పొలానికి నిప్పు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని సోమవారం మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బారెడ్డి అశోక్‌రెడ్డి ఫిర్యాదు చేశాడు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. మిర్యాలగూడ మండలం నందిపాడు గ్రామ శివారులోని సర్వే నంబర్ 391/1లో 2.07 ఎకరాల భూమిని జానయ్య అనే వ్యక్తి నుంచి 2009లో బారెడ్డి అశోక్‌రెడ్డి కొనుగోలు చేసుకొని సాగు చేసుకుంటున్నాడు. అంతకుముందు ఇదే భూమిని జానయ్యకు అమ్మిన ముత్యాలు అనే వ్యక్తి కుమారుడు మల్లయ్య.. భూమిలో హెచ్చుతగ్గులు ఉన్నాయని అంటూ సోమవారం తెల్లవారుజామున అశోక్‌రెడ్డి పొలం చుట్టూ రెండు చోట్ల నిప్పు పెట్టాడు. దీంతో మల్లయ్యపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధితుడు అశోక్‌రెడ్డి పేర్కొన్నాడు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కె. నరేష్ తెలిపారు.



## ప్రజల దాహార్తి తీర్చేందుకే చలివేంద్రాలు



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే బీఎల్‌ఆర్

హాలియా : మండు వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సుప్రియ బోర్ వెల్స్ ఎర్త్ మువర్స్ సౌజన్యంతో పట్టణంలోని దేవరకొండ రోడ్డు వెంట ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం వారు ప్రారంభించి మాట్లాడారు. వేసవిలో కాలంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి ఏర్పాటు చేసిన చలివేంద్రాలు ప్రజలకు ఎంతో దోహద పడుతాయన్నారు. మండు వేసవిలో ప్రజలు తాగునీటికి అల్లాడుతారని అలాంటి వారికి చల్లని నీటిని అందిస్తే ఎంతో మేలు జరుగుతుందన్నారు. వేసవిలో ప్రజలు తాగునీటి కోసం అల్లాడకుండా ఉండేందుకు సుప్రియ బోర్ వెల్స్ ఎర్త్ మువర్స్ అధినేత చింతరెడ్డి కోటిరెడ్డి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే బీఎల్‌ఆర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అనుముల మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ గౌడ్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజా రమేష్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్, కోటిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాఘవరెడ్డి, ప్రసాద్, ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు పాండునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పార్వతీరామలింగేశ్వరస్వామి కల్యాణోత్సవం



పార్వతీరామలింగేశ్వరస్వామి వారి కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు

వేములపల్లి : మండలంలోని ఆమనగల్లు గ్రామంలో కొలువైన శ్రీపార్వతీరామలింగేశ్వరస్వామి ఆలయంలో పార్వతీపరమేశ్వరుల కల్యాణోత్సవాన్ని సోమవారం తెల్లవారుజామున వేదపండితులు నారాయణం సూర్యనారాయణశర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమీప గ్రామాలతోపాటు ఆయా మండలాల్లోని భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం భక్తులకు కొప్పెర కోటయ్యమంగమ్మ దంపతుల జ్ఞాపకార్థంగా వారి కుమారులు కొప్పెర వెంకటనర్సయ్య అరుణ దంపతులు, కొప్పెర లక్ష్మయ్యశోభారాణి దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కాగా జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ విజయ్‌కుమార్ తన సిబ్బందితో కలిసి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు అశోకకుమారి దంపతులు, ఆలయ ధర్మకర్తలు లొండ కలమ్మ, పెరుమాళ్ల జోజి, కొండ వెంకన్న, వాకిట భిక్షం, ముత్యాల యుగంధర్, పిల్లల సందీప్, మాజీ సర్పంచ్ వల్లంపట్ల రఘూన్స్రప్రవీన్, అర్చకులు రెంటాల మణిశర్మ, సతీష్‌శర్మ, నగేష్, హరి, వెంకటేష్ పాల్గొన్నారు.